క్లుప్తంగా

10న కలెక్టరేట్ ఎదుట నిరసన

నల్లగొండ టౌన్ : అంగన్‌వాడీ ఉద్యోగుల కోర్కెల దినం సందర్భంగా ఈ నెల 10న కలెక్టరేట్ ఎదుట నల్లచీరలతో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సీడీపీఓకు వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు.

మునుగోడు : గౌడ కులస్తుల హక్కుల సాధన కోసం ఈ నెల 10 కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు గీత కార్మికులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న గౌడ్ కోరారు. శుక్రవారం మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గీత కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం మండల అధ్యక్షుడు ఐతగోని మల్లేష్ గౌడ్, కర్నాటి దశరథ, పాలకూరి శ్రీను, మాదగోని స్వామి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

కేతేపల్లి : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని కొత్తపేట గ్రామంలో శుక్రవారం జరిగింది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కందికంటి రాజశేఖర్(28) నాలుగు రోజుల క్రితం చివ్వెంల మండలం ఐలాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో రాజశేఖర్‌ను కుటుంబీకులు అదేరోజు హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పోడు రైతులందరికీ హక్కు పట్టాలు ఇవ్వాలి

నల్లగొండ టౌన్ : అర్హత కలిగిన గిరిజన, గిరిజనేతర పోడు రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు రవినాయక్, కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా జరిగిన సంఘం సమావేశంలో వారు మాట్లాడారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనుల కారణంగా శనివారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ జిల్లా అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రిజిస్ట్రేషన్ కార్యాలయం, జెడ్పీ, మున్సిపాలిటీ కార్యాలయం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

సభ్యత్వ నమోదు

నకిరేకల్ : నకిరేకల్‌లోని మైనార్టీ, సాంఘిక సంక్షేమ, గురుకుల పాఠశాలల్లో శుక్రవారం యూటీఎఫ్ నకిరేకల్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు, జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు టీ.నర్సింహమూర్తి, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మాదగోని నరేందర్‌గౌడ్


నియామకపత్రం అందిస్తున్న వెంకన్నగౌడ్

నల్లగొండ టౌన్, మునుగోడు : బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మునుగోడు మండల కేంద్రానికి చెందిన మాదగోని నరేందర్‌గౌడ్ నియమితులయ్యారు. శుక్రవారం నరేందర్‌గౌడ్‌కు జిల్లా కేంద్రంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్నగౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నేరటి మల్లేష్‌యాదవ్, బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చామకూరి లింగస్వామి, అశోక్, స్వామి, భాస్కర్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఈటలను కలిసిన నాయకులు

నల్లగొండ టూటౌన్ : బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఈటల రాజేందర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఈటలకు బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. ఆయన వెంట బొజ్జ శేఖర్, మహేష్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల: మండలంలోని తాళ్ళవెల్లెంల గ్రామానికి చెందిన గంజి దామోదర్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. శుక్రవారం దామోదర్‌ను ఆ గ్రామ మాజీ సర్పంచ్ వడ్డెపల్లి శ్రీశైలం పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు.

రాచకాల్వలో శ్రమదానం

శాలిగౌరారం : రాచకాల్వలో జాలువాగు వద్ద రామగిరి గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుజిలాల్ శేఖర్‌బాబు, నీటిసంఘం మాజీ చైర్మన్ చాడ హతీష్‌రెడ్డి నేతృత్వంలో శ్రమదానం చేశారు. కాల్వలో గుర్రపు డెక్కను తొలగించారు.

నిలిచిన సీసీ రోడ్ల నిర్మాణం

- నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్
- అడ్డుకున్న చిట్యాల మున్సిపాలిటీ వాసులు
- నిలిచిపోయిన పనులు


వెంకటాపురంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకుంటున్న గ్రామస్తులు (ఫైల్)


వెంకటాపురంలో నాణ్యత లోపంతో పూర్తిచేసిన సీసీ రోడ్డు

చిట్యాల : మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి టీయూఎఫ్ఐడీసీ(తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ద్వారా నిధులు మంజూరయ్యాయి. పనులను సైతం ఆరు నెలల క్రితం ప్రారంభించారు. కాంట్రాక్టర్ సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతాప్రమాణాలు పాటించడంలేదని ఆయా వార్డుల్లోని ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో రోడ్ల నిర్మాణ పనులను నిలిపివేశారు.

మూడు కోట్ల నిధులతో..

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పన్నెండు వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి టీయూఎఫ్ఐడీసీ ద్వారా మూడు కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. ఆ నిధులతో పన్నెండు వార్డుల్లో వార్డుకు ఐదు వందల మీటర్ల చొప్పున మొత్తంగా ఆరు కిమీ దూరం మేరకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఈ ఏడాది జనవరి ఐదో తేదీన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పనులను ప్రారంభించారు. ఈ రోడ్లను కాంట్రాక్టర్ ఆరు నెలల్లో పూర్తి చేయాల్సి ఉంది. మున్సిపాలిటీలోని రెండో వార్డు(శ్రీ వెంకటేశ్వర కాలనీ), ఒకటో వార్డు(శివనేనిగూడెం), ఆరో వార్డు(వెంకటాపురం)లో ఐదు వందల మీటర్ల చొప్పున సీసీ రోడ్ల నిర్మాణ పనులను కాంట్రాక్టర్ చేపట్టారు. మిగిలిన తొమ్మిది వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణాన్ని కాంట్రాక్టర్ చేపట్టలేదు.

నాణ్యతా లోపంతో నిర్మాణం..

ఒకటో వార్డు(శివనేనిగూడెం), ఆరో వార్డు(వెంకటాపురం)లో సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను కాంట్రాక్టర్ పాటించలేదు. దీంతో ఆ వార్డు ప్రజలు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టకుండా అడ్డుకున్నారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకుండానే సెలవు రోజుల్లో నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళల్లో నిర్మాణాలు చేపట్టారు. దీంతో ఆ రెండు వార్డుల ప్రజలు రోడ్ల నిర్మాణాలను అడ్డుకున్నారు. అనంతరం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు, మున్సిపల్ అధికారులకు వార్డు ప్రజలు ఫిర్యాదు చేశారు. దీంతో క్యూసీ అధికారులు సీసీ రోడ్లను పరిశీలించి కాంట్రాక్టర్‌కు రావాల్సిన బిల్లులు నిలిపివేశారు. దీంతో ఆ కాంట్రాక్టర్ తొమ్మిది వార్డుల్లో ఇంకా చేయాల్సిన సుమారు నాలుగున్నర కిమీ దూరం సీసీ రోడ్ల నిర్మాణాన్ని నిలిపివేశారు. కాగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన ఆరు నెలల లోపు పూర్తి చేయాల్సి ఉంది. కానీ ఇప్పటికే గడువు పూర్తి కావొచ్చింది. సంబంధిత అధికారులు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు చర్యలు తీసుకోవాలని నాణ్యతా ప్రమాణాలతో సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులకు ఫిర్యాదు చేశాం



మున్సిపాలిటీలోని ఆరో వార్డులో(వెంకటాపురం)లో సీసీ రోడ్ల నిర్మాణంలో సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించలేదు. దీంతో నిర్మాణ సమయంలోనే రోడ్ల నిర్మాణాన్ని అడ్డుకుని అధికారులకు ఫిర్యాదు చేశాం. నాణ్యతా లోపంతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినందుకుగాను కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సిన బిల్లులను అధికారులు నిలిపివేశారు.

– అవిశెట్టి శంకరయ్య, వెంకటాపురం

కాంట్రాక్టర్‌కు బిల్లులు రాలేదు

చిట్యాల మున్సిపాలిటీలో టీయూఎఫ్ఐడీసీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను కాంట్రాక్టర్ చేపట్టారు. ఇప్పటికే రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసిన కిలోమీటరున్నర దూరానికి సంబంధించిన బిల్లులు కాంట్రాక్టర్‌కు రాలేదు. బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ తదుపరి నిర్మాణాలు చేపట్టలేదు. త్వరలోనే మిగిలిపోయిన వార్డుల్లో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.

– గౌతం, ఇన్‌చార్జ్ ఏఈ, చిట్యాల మున్సిపాలిటీ

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


కట్టంగూర్ : ప్రాజెక్ట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్ : రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అయిటిపాముల గ్రామ పరిధిలో ఉన్న రిజర్వాయర్ వద్ద నిర్మించనున్న లిఫ్ట్ ప్రాంతాన్ని అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాజెక్ట్ నిర్మాణంతో నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది గ్రామాల్లో 8 వేల ఎకరాల సాగుకు నీరు అందుతుందని తెలిపారు. లిఫ్ట్ ఏర్పాటుకు 240 ఎకరాల భూసేకరణ చేసినట్లు పేర్కొన్నారు. వల్లాల, కడపర్తి గ్రామాల నుంచి మిగతా గ్రామాలకు కాలువల ద్వారా నీరు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. రిజర్వాయర్ నుంచి లిఫ్ట్ వరకు 600 మీటర్ల మేర అప్రోచ్ కాలువ ఏర్పాటు చేస్తామన్నారు. మరో పది రోజుల్లో మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా అయిటిపాముల లిఫ్ట్ పనులను శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీలు తరాల బలరాములు, మాద ధనలక్ష్మి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏడుకొండలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, ఎంపీటీసీ పాలడుగు హరికృష్ణ, నీటి పారుదల శాఖ డీఈ శ్రీనివాస్, ఏఈ రాజశేఖర్‌రెడ్డి ఉన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరిక

చిట్యాల : సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీలో చేరినవారిలో వట్టిమర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడి శ్రీను, మాజీ ఉప సర్పంచ్ సరిపంగి దశరథ, పాల సంఘం చైర్మన్ నర్రా వెంకట్‌రెడ్డితో పాటు నలభై కుటుంబాలవారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు నర్రా శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పర్నే నరేందర్‌రెడ్డి, నాయకులు మేడి కృష్ణయ్య, మేడి నర్సింహ, మేడి రాజు, జాల ప్రకాష్, జాల శ్రీశైలం పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం


జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణమాదిగ జన్మదినోత్సవాన్ని శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ బకరం శ్రీనివాస్‌మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్నమాదిగ, జిల్లా అధ్యక్షుడు లంకపల్లి నగేష్‌మాదిగ, మండల అధ్యక్షుడు బొజ్జ దేవయ్య, కూరపాటి కమలమ్మ, పెరిక శ్రీనివాసులు, కొత్త వెంకన్న, కత్తుల మారయ్య, దుబ్బ సత్యనారాయణ, మాసారం వెంకన్న, బొజ్జ నాగరాజు, రాజు, శంకరయ్య, చంటి, రాంబాబు, లింగస్వామి, ప్రభాకర్, గిరి, జయకుమార్, యాదగిరి, ప్రజా, శ్రీను, పరమేష్, అశోక్, జలంధర్, శేషగిరి పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ : ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గ్యార శ్రీనివాస్, జిల్లా నాయకుడు జిల్లా తిరుమలేష్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఎంజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జీడిమెట్ల రమేష్, కురంపల్లి అశోక్, వడ్డె రంజిత్, గ్యార సాయి, రమణ, ఇరిగి నరేష్, ఉదయ్, జిల్లా నరేష్, జిల్లా సైదులు, అభి, రాములు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సునిత

చిట్యాల : అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని చిట్యాల ఎంపీపీ కొలను సునితవెంకటేష్‌గౌడ్ అన్నారు. చిట్యాల ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. సుంకెనపల్లి ఎంపీటీసీ మర్రి వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సంతాప తీర్మానాన్ని ఉరుమడ్ల ఎంపీటీసీ పెద్దబోయిన సత్తయ్యయాదవ్ ప్రవేశపెట్టగా సభ్యులందరూ సంతాపం తెలిపారు. అనంతరం పలువురు సభ్యులు మాట్లాడుతూ మండలంలోని బొంగోని చెర్వు, ఎలికట్టె, నేరడ గ్రామాల్లో వైకుంఠధామాలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ అధికారులను కోరారు. చిన్నకాపర్తి గ్రామంలోని చెరువులో పేరుకుపోయిన కంపచెట్లను తొలగించాలని అధికారులను కోరారు. గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న మిషన్ భగీరథ పనులను పూర్తి చేసి తాగునీటిని అందించాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ మర్ల అలివేలు రాంరెడ్డి, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, ఎంపీడీఓ బి.లాజర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీ ఎన్నిక

మునుగోడు : మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామ మాల మహానాడు నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా జంగిలి నర్సింహ, ఉపాధ్యక్షులుగా జంగిలి శ్రీశైలం, కందుల రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా జంగిలి శ్రీనయ్య, సహాయ కార్యదర్శులుగా జంగిలి రామస్వామి, చంద్రమోహన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకుడు జంగిలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న యువకులు


రక్తదానం చేస్తున్న అరుణ్

మునుగోడు : ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వ్యక్తికి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు ఇద్దరు యువకులు. నల్లగొండ మండలం దీపకుంట గ్రామానికి చెందిన 54 ఏళ్ల ఏనుగు రంగారెడ్డి అనారోగ్యానికి గురై నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడికి రక్తం చాలా తక్కువగా ఉండడంతో అవసరమైన ఏ పాజిటివ్ రక్తం ఎక్కడా దొరకలేదు. ఆ గ్రూపు రక్తం కలిగిన మునుగోడు మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి అరుణ్‌ను ఫోన్ ద్వారా రంగారెడ్డి కుటుంబ సభ్యులు సంప్రదించగా ఆ యువకుడు వెంటనే స్పందించి నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి రక్తం ఇచ్చాడు. అదేవిధంగా నల్లగొండకు చెందిన మరో యువకుడు షేక్ భాషా కూడా రంగారెడ్డికి రక్తం ఇచ్చి ప్రాణాలు కాపాడారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం

నల్లగొండ క్రైం : నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని నల్లగొండ పట్టణ టూటౌన్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సాయి విశ్వనాథ కాలనీలో ఎస్ఐలు రాజశేఖర్ రెడ్డి, సంపత్‌తో కలిసి 22 సీసీ కెమెరాలను ప్రారంభించి మాట్లాడారు. కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, సత్యనారాయణ, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ తీగల జాన్ శాస్త్రి, ఇబ్రహీం పాల్గొన్నారు.

మునుగోడులో..

మునుగోడు : ప్రతి దుకాణ యజమాని విధిగా తమ షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని దుకాణాల యజమానులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం


విరాళం అందజేస్తున్న పిల్లి రామరాజు

కనగల్ : మండల పరిధిలోని కురంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఎల్లమ్మ ఆలయానికి ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు శుక్రవారం రూ.1,00,116 విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యేరేడ్ల సరస్వతిసుధాకర్‌రెడ్డి, కనగల్ యాదవ సంఘం మండల అధ్యక్షుడు జెట్టి శ్యామ్‌సుందర్ యాదవ్, తలారి మల్లేష్, ఈశ్వరయ్య, నాగార్జున, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కనగల్ మండల పరిధిలోని జి యడవల్లి గ్రామానికి చెందిన దొమ్మటి పిచ్చమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె కుటుంబ సభ్యులను పిల్లి రామరాజు శుక్రవారం పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఆర్థికంగా బలోపేతం కావాలి

రామగిరి(నల్లగొండ): మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్ అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలో మాతృ శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు ఎస్‌కె. రజియా, సూపర్‌వైజర్ టి.విజయలక్ష్మి, ట్రైనర్లు ఎస్.సంతోషి, ఎం.రాణి, కె.స్వప్న పాల్గొన్నారు.

నష్టపరిహారం చెక్కుల పంపిణీ

నార్కట్‌పల్లి : బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టులో భాగంగా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో కాలువ తవ్వకాల్లో భూమి కోల్పోయిన నార్కట్‌పల్లి మండలంలోని రైతులకు శుక్రవారం గిర్దావర్ తరుణ్ చెక్కులు పంపిణీ చేశారు. మండలంలోని ఔరవాణి, బ్రాహ్మణ వెల్లంల, ఎల్లారెడ్డిగూడెం గ్రామాలకు చెందిన 20 మంది రైతులకు చెక్కులు అందజేసినట్లు తెలిపారు.

బెటాలియన్‌లో వైద్యశిబిరం

నల్లగొండ క్రైం : అన్నెపర్తి పోలీస్ బెటాలియన్‌లో కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ సాంబయ్య, అడిషనల్ కమాండెంట్ రామకృష్ణ, అసిస్టెంట్ కమాండెంట్లు తిరుపతి, జగదీశ్వర్ రావు, ఆర్ఐలు వెంకటేశ్వర్లు, అశోక్, వెంకన్న, ప్రవీణ్, శివాని, వరుణ్ పాల్గొన్నారు.

రామకోటి ఆలయంలో శాకాంబరి ఉత్సవం


బీట్ మార్కెట్‌లోని రామకోటి స్థూప ఆలయంలో కుంకుమ పూజ చేస్తున్న భక్తులు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని బీట్ మార్కెట్‌లో గల శ్రీ రామకోటి స్థూప ఆలయంలో శుక్రవారం శాకాంబరి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. అనంతరం అష్టోత్తర పూజలు నిర్వహించారు. అదేవిధంగా 120 మంది భక్తులు కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి రాములు, గోవర్ధన్, పండరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన మెస్ చార్జీలు అమలు చేయాలి

నకిరేకల్ : సంక్షేమ హాస్టళ్లలో పెంచిన మెస్ చార్జీలను వెంటనే అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ ప్రభుత్వాన్ని కోరారు. నకిరేకల్‌లోని ఎస్సీ హాస్టల్లో శుక్రవారం ఆయన సర్వే నిర్వహించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా హాస్టల్ విద్యార్థులకు నేటికీ నోట్ పుస్తకాలు అందలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు రవీందర్, శంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని తిప్పలమ్మగూడెంలో అభివృద్ధి పనులకు రూ. 35 లక్షల నిధులు మంజూరైనట్లు జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి తెలిపారు. శుక్రవారం గ్రామంలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 25 లక్షలతో కల్వర్టు, రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. సర్పంచ్ రొట్టెల రమేష్, ఉప సర్పంచ్ రమాదేవినాగరాజు, జాకటి మోష, గ్రామస్తులు గుర్రం వెంకట్‌రెడ్డి, వల్లపురెడ్డి పెద్దిరెడ్డి, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

మర్రిగూడ : తమకు న్యాయం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఎదుట రైతులు చేస్తున్న దీక్షలు శుక్రవారం మూడో రోజుకు చేరాయి. కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక


శాలిగౌరారం: పేదరికంతో ఇబ్బందులు పడుతున్న వారిని ఆదుకునేందుకే ఫౌండేషన్ స్థాపించామని ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ తాడోజు శ్రీకాంత్‌రాజు అన్నారు. శుక్రవారం ఫౌండేషన్ మండల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండల అధ్యక్షుడుగా శాలిగౌరారంకు చెందిన గుండా దుర్గయ్య, గౌరవాధ్యక్షుడిగా కల్లెపల్లి చంద్రయ్య, ఉపాధ్యక్షుడిగా లక్ష్మణాచారి, ప్రధాన కార్యదర్శిగా పజ్జూరి రవీందర్‌రెడి, కార్యదర్శిగా బత్తుల వెంకన్న, సంయుక్త కార్యదర్శిగా జిట్టబోయిన యాదయ్య, కోశాధికారిగా తొనుకునూరి సత్యనారాయణ, ప్రచార కార్యదర్శిగా బొల్లేపల్లి సైదులు, 12 మంది కార్యవర్గ సభ్యులు నియమితులయ్యారు.

చేనేత కార్మికులకు అవగాహన

చిట్యాల : చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ పథకాలపై శుక్రవారం మండలంలోని నేరడ గ్రామంలో చేనేత కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా చేనేత జౌళి శాఖ ఏడీ ఎస్.ద్వారక్.. నేతన్నకు చేయూత, చేనేత మిత్ర, చేనేత బీమా పథకాలపై చేనేత కార్మికులకు వివరించారు. ఏడీ ఎం.విజయలక్ష్మీ, ఏడీఓ గీత రాణి, సీడీఎం మీనాక్షి, నేరడ గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గంజి కృష్ణయ్య, కందగంట్ల గణేశ్, కర్నాటి హరికృష్ణ, మిర్యాల దామోదర్, మిర్యాల నాగార్జున, పొట్టబత్తిని మురళి, మిర్యాల ప్రభాకర్, మిర్యాల కృష్ణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా చేనేత జౌళి శాఖ ఏడీ ద్వారక్

ఎమ్మెల్యేకు సన్మానం


సన్మానిస్తున్న బోడంగిపర్తి గ్రామస్తులు

చండూరు : మండల పరిధిలోని పుల్లెంల గ్రామం నుంచి బోడంగిపర్తి గ్రామానికి రూ.మూడు కోట్ల 15 లక్షలు, చొల్లేటి నుంచి బోడంగిపర్తికి రూ.రెండు కోట్ల 70 లక్షల నిధులతో బీటీ రోడ్డు మంజూరు చేసినందుకు గాను బోడంగిపర్తి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు రేవల్లి నరేష్, కార్యదర్శి ఒట్టికోటి శ్రీనివాస్, బొమ్మరబోని రామలింగయ్య, శ్రవణ్, మహేష్, సత్తార్, బాలరాజు, నరేష్ నరసింహ, సాయి నరసింహచారి వరికుప్పల సురేష్, ఎండీ సుజావుద్దీన్, సరికొండ ముత్యాలు పాల్గొన్నారు.

లక్ష రుణమాఫీ చేయాలి

నకిరేకల్ : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి కందాల ప్రమీల కోరారు. నకిరేకల్‌లోని సీపీఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, నాయకులు బొజ్జ చిన వెంకులు, లూర్దు మారయ్య, వంటిపాక కృష్ణ, ఇందిరా, నాగమణి, కొప్పుల అంజయ్య పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


నార్కట్‌పల్లి : సమ్మెలో పాల్గొన్న కార్మికులు


మర్రిగూడ : సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు

నల్లగొండ రూరల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున అన్నారు. శుక్రవారం రెండోరోజు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి సైదులు, వినోద్, రాములు, సత్యనారాయణ, భద్రయ్య, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. సంఘం మండల అధ్యక్షుడు జిల్లా విజయ్, కొంగల నర్సింహ, పాండు, యాదయ్య, శంకర్, మంజుల, వాజీద్, కిరణ్, నగేష్, రాములు, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం రెండో రోజు కొనసాగింది. సమ్మెకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మద్దతు తెలిపారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు వట్టిపల్లి హనుమంతు, ఊరిపక్క లింగయ్య, రాములు, రమేష్, మంజుల, సునీత, లచ్చయ్య, వెంకటేష్, ముత్తయ్య, ముత్తమ్మ, నరసింహ పాల్గొన్నారు.

చండూరు : పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చండూరు, గట్టుప్పల్ మండలాల కార్మికులు నిర్వహించిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఐటీయూ మండల కన్వీనర్ మోగదాల వెంకటేష్, తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకరయ్య, పుష్పలత, దాసు, అబ్బయ్య, వెంకటమ్మ, పద్మ, చంద్రయ్య, వెంకన్న, పరమేష్, మహేందర్, శ్రీనివాస్, భిక్షం, యాదగిరి, నాగరాజు, అంజమ్మ పాల్గొన్నారు.

మునుగోడు : గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే నేరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం రెండో రోజు మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు నెల్లికంటి సత్యం మద్దతు తెలిపి మాట్లాడారు. పార్టీ మండల కార్యదర్శి చాపల శ్రీను, గుర్జ రామచంద్రం, బెల్లం శివయ్య, దుబ్బ వెంకన్న, బండారి శంకర్, వరికుప్ప ముత్యాలు, రెడ్డిమల్ల యాదగిరి, రాజు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : గ్రామపంచాయతీ కార్మికులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి రెండవ రోజుకు చేరుకుంది. సంఘం జిల్లా అధ్యక్షుడు గూని గంగరాములు, మండల అధ్యక్షుడు మందుల సాయిలు, ఉపాధ్యక్షుడు బోడ నర్సింహ, కార్యదర్శి చర్లపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి మద్ది మల్లేష్ పాల్గొన్నారు.

నాంపల్లి : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరింది. సమ్మెకు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మద్దతు తెలిపారు. నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, వెంకటమ్మ, రామస్వామి, రవితేజ, పార్వతమ్మ, సులోచన, గణేశ్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : గ్రామ పంచాయతీ సిబ్బంది డిమాండ్లను పరిష్కరించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రావణ్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న కార్మికులనుద్దేశించి ఆయన మాట్లాడారు. సీపీఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, వెంపటి శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది వెంకన్న, షకీల్, నరసింహ, శేఖర్, శివశంకర్ పాల్గొన్నారు.